Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మనసేత్రం

Follow

పేజీలు 10

గురువారం, అక్టోబరు 9, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఎడారి గాలి నుంచి స్వచ్ఛమైన నీరు

### రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్



న్యూఢిల్లీ, అక్టోబరు 8 : ఎడారి గాలి నుంచి స్వచ్ఛమైన నీటిని సేకరించడం, వాతావరణంలోని హానికర కర్బన ఉద్గారాలను బంధించడం వంటి అసాధారణ పనులకు వీలు కల్పించే వినూత్న ఆవిష్కరణకు ఈ ఏడాది రసాయన శాస్త్రంలో అత్యున్నత పురస్కారం

(మిగతా 2వ పేజీలో)

## ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు




పాట్నా, అక్టోబరు 8, (వాయిస్ టుడే )

బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్‌డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.బిహార్‌లో నవంబర్ 6న మొదటి దశలో 18 జిల్లాల్లోని 108 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఇందులో ఉత్తర, మధ్య, పశ్చిమ, దక్షిణ బిహార్‌లోని కొన్ని ముఖ్య నియోజకవర్గాలు చేరుతాయి. దర్భంగా, ఆరా, బిహార్‌షరీఫ్, నలంద, బక్సర్, చాప్రా, పట్నా వంటి ప్రాంతాలు ఇక్కడ భాగస్వామి. ఈ జిల్లాలు బీజేపీ, జేడీయూ కలిసి బలమైన పట్టు కలిగిన ప్రదేశాలుగా పరిగణించబడతాయి. రెండో దశలో, నవంబర్ 11న 20 జిల్లాల్లోని 120 స్థానాలకు ఓటింగ్ జరుగుతుంది. రక్సాల్, సుపాల్, కటిహార్,

(మిగతా 2వ పేజీలో)



## అడ్లూరి లక్ష్మణ్‌కు పొన్నం ప్రభాకర్ క్షమాపణ

హైదరాబాద్,, అక్టోబరు 8 : తెలంగాణలో రెండు రోజులుగా ఇద్దరు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య నెలకొన్న అనుచిత వ్యాఖ్యల వివాదం ముగిసింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం నాడు తన నివాసంలో ఇద్దరు మంత్రులతో సమావేశమయ్యారు. తనకు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాకు పార్టీ సంక్షేమం తప్ప మరో దురుద్దేశం లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. అయితే తాను ఆ మాట అనకపోయినా మీడియాలో వచ్చిన కథనాలతో ఆయన బాధ పడ్డారు, కనుక అందుకు అడ్లూరి లక్ష్మణ్‌కు పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు. తనకు అలాంటి ఆలోచన లేదు.. ఆ ఒరవడి లో పెరగలేదని, కాంగ్రెస్ పార్టీ ఆ సంస్కృతి నేర్పలేదు అన్నారు.సామాజిక న్యాయానికి పోరాడే సందర్భంలో వ్యక్తిగత అంశాలు పక్కన ఉంచుతాం. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంలో బలహీనవర్గాల బిడ్డగా రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాహుల్ గాంధీ సూచన మేరకు 42 శాతం రిజర్వేషన్ల కోసం మా పోరాటం జరుగుతుంది. మేమంతా ఐక్యంగా భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పని చేస్తాం. అడ్లూరి లక్ష్మణ్ కి వ్యక్తిగతంగా క్షమాపణలు చెప్తున్న.. కరీంనగర్ లో మాదిగ సామాజిక వర్గం మేమంతా కలిసి పెరిగాం. ఆ అపోహ ఉండవద్దని విజ్ఞప్తి చేస్తున్న' అని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ భేటీలో మంత్రి వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, శివసేన రెడ్డి ,సంపత్ కుమార్, అనిల్ ,వినయ్ కుమార్ పాల్గొన్నారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇద్దరు మంత్రులను సమన్వయ పరిచారు. మంత్రుల మధ్య ఏర్పడ్డ అభిప్రాయ బేధాలను సరిదిద్దడంతో వివాదం సద్దుమణిగింది. తాను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని,

(మిగతా 2వ పేజీలో)

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపైనే దృష్టి

హైదరాబాద్, అక్టోబరుచ8, (వాయిస్‌టుడే )





తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కన్నా ఎక్కువగా జూబ్లిహిల్స్ ఉపఎన్నికపైనే దృష్టి సారించారు. తెలంగాణలో సంఖ్యాపరంగా పార్టీలు ఎక్కువే. కానీ ప్రధాన పోటీ జరిగేది మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్యనే. అయితే జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో డైరక్ట్ పాలిటిక్స్ అసలు కనిపించడం లేదు. అన్నీ తెర వెనుక రాజకీయాలే కనిపిస్తున్నాయి. పార్టీల గెలుపు వెనుక రాజకీయ సమీకరణాలే కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందుకే ఇతర పార్టీల మద్దతు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. మజ్లిస్ పార్టీతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఆ పార్టీ మద్దతు తమకే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కానీ మజ్లిస్ వైపు నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. మజ్లిస్ విధానం ప్రకారం ఆ పార్టీ ఎవరికి బహిరంగంగా మద్దతు ప్రకటించదు. కానీ లోపాయికారీ మద్దతు మాత్రం

(మిగతా 2వ పేజీలో)

## సోలో బతుకే సో బెటర్

### కమలం దారి అదేనా



హైదరాబాద్, అక్టోబరు 8, (వాయిస్‌టుడే)

తెలంగాణ బీజేపీ ఒక విషయంలో మాత్రం స్పష్టంగా ఉంది. ఏ ఎన్నిక జరిగినా ఒంటరి పోరాటానికే సిద్ధమవుతుంది. మిగిలిన పార్టీల నేతలను తమలో కలుపుకుని మరింత బలోపేతమై తెలంగాణ రాష్ట్రాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నప్పటికీ తెలంగాణలో మాత్రం అందుకు ససేమిరా అంగీకరించడం లేదు. సొంతంగా తెలంగాణలో ఎదగడమే దాని అసలు లక్ష్యంగా కనిపిస్తుంది. రాష్ట్ర నాయకులు మాత్రమే కాదు.. కేంద్ర నాయకత్వం కూడా ఈ విషయంలో ఒకే మాట.. ఒకే తీరు. తమకు ఎవరితోనూ పొత్తు అవసరం లేదన్న అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేస్తున్నారంటే బీజేపీ లో అంత కాన్ఫిడెన్స్ ఎందుకు పెరిగిందన్న దానిపై రాజకీయంగా చర్చ జరుగుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ ఒంటరి పోరు చేయాలని నిర్ణయించింది. . 2014కు ముందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు ఉమ్మడి రాష్ట్రంగా ఉండేవి. అప్పుడు పార్టీ అధ్యక్ష పదవిలో ఎవరున్నప్పటికీ రెండు చోట్ల పెద్దగా పార్టీకి ఎదుగుదల కనిపించలేదు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మాత్రం ఆంధ్రప్రదేశ్ లో తన బలాన్ని ఏ మాత్రం పెంచుకోలేకపోయింది. అయితే అక్కడ కూటమిని కట్టింది. తెలుగుదేశం పార్టీ, జనసేనతో కలసి అధికారంలోకి రాగలిగింది. అవసరమైన స్థానాలను పొందగలిగింది. రాష్ట్ర విభజన జరిగిన తొలి ఎన్నికలోనూ టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి. 2019 ఎన్నికల్లో విడిగా పోటీ చేసి ఓటమిని చవిచూశాయి. బీజేపీకి అయితే ఒక్క శాతం ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందుకే 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలసి సూపర్ విక్టరీని సాధించాయి. దసరా షాపింగ్ గ్రైడ్రేడీ అయిపోండి దొరా సొంతంగా గ్రాఫ్ పెంచుకునేలా... ఇక తెలంగాణలోకి వచ్చేసరికి బీజేపీ గ్రాఫ్ సొంతంగా పెంచుకుంటూ పోతుంది. 2014 ఎన్నికల్లో కొన్ని సీట్లను గెలిచిన బీజేపీ 2018 శాసనసభ ఎన్నికల్లో మాత్రం కేవలం ఒక్క స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే 2023 ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారతీయ జనతా పార్టీ ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అలాగే 2024 పార్లమెంటు ఎన్నికల్లోనూ ఎనిమిది పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించి మరింత గ్రాఫ్ ను మెరుగుపర్చుకుంది. అందుకే ఏపీలో కూటమి ఉన్నప్పటికీ, తెలంగాణలో మాత్రం తెలుగుదేశం పార్టీ, జనసేనలతో పొత్తు ఉండబోదని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. తెలంగాణలో ఆ రెండు పార్టీలు సీమాంధ్రకు చెందిన పార్టీలుగా గుర్తింపు పొందడంతో దూరం పెట్టారన్నది వాస్తవం. వచ్చే నెలలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది.ఈ ఎన్నికలోనూ బీజేపీ పొత్తు పెట్టుకునే అవకాశాలు లేవన్నది పార్టీ నేతల అభిప్రాయంగా ఉంది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో టీడీపీతో పాటు సినిమా వాళ్లు ఎక్కువగా ఉన్నప్పటికీ

(మిగతా 2వ పేజీలో)

## రేవంత్ రెడ్డి.. సొంత జిల్లా వికారాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ గెస్ట్ లెక్చరర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించు

### జీతాలు ఇవ్వక, ఉద్యోగాలు మానేసే పరిస్థితివారికి కల్పించడం దుర్మార్గం: మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్ లో 9 నెలలుగా జీతాలు రాక ఇంటర్ కళాశాలల గెస్ట్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకపోవడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బతుకమ్మ, దసరా పండుగలు కూడా జరుపుకోకుండా లెక్చరర్లు పస్తులు ఉండేలా చేసిన పాపం ఈ పాపిష్టి కాంగ్రెస్ ప్రభుత్వానిది. నెలల తరబడి జీతాలు పెండింగ్ లో ఉంటే వారి బతుకు ఎలా సాగుతుంది, కుటుంబ పోషణ ఎలా జరుగుతుంది. అధికారులను కలిసి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో, ఓపిక నశించి కళాశాలకు వెళ్లకూడదని నిర్ణయించున్నారు. లెక్చరర్లు కళాశాలలకు వెళ్లకుంటే విద్యార్థులకు పాఠాలు ఎవరు చెబుతారు? సిలబస్ ను ఎవరు పూర్తి చేస్తారు? మీ నిర్లక్ష్యం వల్ల లెక్చరర్లే కాదు, విద్యార్థులు నష్టపోవాల్సి వస్తున్నది. పాఠాలు చెప్పే గురువులకే గౌరవం ఇవ్వని ప్రభుత్వం..ఇక విద్యార్థుల భవిష్యత్తు గురించి ఎలా ఆలోచిస్తుంది? సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోని గెస్ట్ లెక్చరర్ల వేతనాల పరిస్థితి ఇంకెంత దారుణమో ఊహించుకోవచ్చని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. కోతలు కోయడం ఆపేసి, ఉద్యోగులకు జీతాలు చెల్లించడంపై దృష్టి సారించండి. మీ సొంత జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఇంటర్ కళాశాలల గెస్ట్ లెక్చరర్ల వేతనాలు వెంటనే విడుదల చేసి, మీ పరువు కాపాడుకోండని అన్నారు.



### బీసి రిజర్వేషన్లు...

## హైకోర్టులో పిటిషనర్ల హైవోల్టేజ్ వాదనలు

హైదరాబాద్, అక్టోబరు 8 : స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 9పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం వాదనలు జరిగాయి. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ అన్ని సంబంధిత పిటిషన్లను కలిపి విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాదులు ఈ రిజర్వేషన్‌ను రాజ్యాంగ విరుద్ధమని, 50 శాతం పరిమితిని ఉల్లంఘిస్తుందని వాదించారు. ప్రభుత్వ తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మాను సింఘ్వీ, అడ్వకేట్ జనరల్ ఏ. సుదర్శన్ రెడ్డి శాస్త్రీయ సమీక్షలు, నిపుణుల సిఫార్సుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామని వాదించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మొదట 25 శాతం రిజర్వేషన్లు ఉండగా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో 9 ద్వారా దీన్ని 42 శాతానికి పెంచింది. ఇది ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లతో కలిపి మొత్తం 67 శాతం అవుతుందని చెల్లబాటు కాదని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. 2018లో హైకోర్టు 34 శాతం బీసీ రిజర్వేషన్‌ను రద్దు చేసిందని పిటిషన్ల తరపు లాయర్లు గుర్తుచేశారు. బుట్టెంబారి మాధవరెడ్డి , సముద్రాల రమేశ్‌లు ప్రధాన పిటిషనర్లుగా దాఖలు చేసిన పిటిషన్లలో వారి న్యాయవాదులు కీలక అంశాలను వివరించారు. సుప్రీంకోర్టు 'ఇంద్రా సాహ్నీ' కేసులో నిర్ణయించినట్లు, రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. బీసీ 42%, ఎస్సీ 15%, ఎస్టీ 10%తో మొత్తం 67% అవుతుంది. విద్య, ఉద్యోగాల్లో 50% దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచకూడదని వాదించారు. 42% రిజర్వేషన్‌కు బీసీ కుల గణన చేశారని ప్రభుత్వం చెబుతున్నా,

(మిగతా 2వ పేజీలో)

# ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

కిషన్‌గంజ్, పూర్ణియా వంటి సరిహద్దు జిల్లాలు ఇక్కడ ప్రధానంగా ఉంటాయి, ఇవి ముస్లిం జనాభా ఆధిక్యత కలిగిన ప్రాంతాలు. మొత్తంగా రెండు విడతల్లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ విభజన ప్రథమ దశలో ఎన్‌డీఏకు అనుకూలంగా, రెండో దశలో మహాఘట్‌బంధన్‌కు అవకాశాలు కల్పిస్తుందని విశ్లేషకులు అంచనా.బిహార్‌లో రెండు కూటములు ప్రధానంగా ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ (బీజేపీ%-%జేడీయూ), ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ (ఆర్‌జేడీ%-%కాంగ్రెస్). ఈ కూటముల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అంచనా. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక, సీటు పంపిణీలో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ కసరత్తు కూటముల మధ్య సమతుల్యతను పరీక్షిస్తుంది. ఎల్‌జేపీ విభజన, ఈ ప్రక్రియను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. ఫలితంగా, చిన్న పార్టీలు ఓట్లను చీల్చే అవకాశం పెరిగింది.ప్రీ పోల్ సర్వేలు ఎన్‌డీఏ, మహాఘట్‌బంధన్ మధ్య సమాన పోటీని సూచించాయి, అయితే మహాఘట్‌బంధన్‌కు స్వల్ప ఆధిక్యం (52%) ఎన్డీఏకు (38%) ఉందని ఒపీనియన్ పోల్స్ చెప్పాయి. కానీ సెప్టెంబర్ నుంచి పరిస్థితి మారింది. నీతీష్ కుమార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) వ్యవస్థ, ఓటర్ల మనసులను ఆకర్షించాయి. మహిళల ఖాతాల్లో ఆగస్టు%-%సెప్టెంబర్‌లో బదిలీలు సమయానికి చేయబడటం, యువతకు రూ.10 వేల సహాయ పథకం ప్రారంభం వంటివి ఈ మార్పుకు మూలం. నీతీష్‌కు రాష్ట్రవ్యాప్తంగా భావోద్వేగ సానుభూతి ఉండటం వల్ల, కూటమి మార్పులు జరిగినా ఆయన ప్రభావం కొనసాగుతోంది. ఇది ఎన్‌డీఏకు మొత్తం బలాన్ని పెంచుతూ, పోటీని ఒక్కసారిగా మలుపు తిప్పుతోంది.బిహార్ ఎన్నికలు కుల ఆధారిత ఓటు బ్యాంకుల చుట్టూ తిరుగుతాయి. మహాఘట్‌బంధన్‌కు ముస్లిం సమాజం (17%), యాదవులు (14%) ప్రధాన మద్దతు. అయితే చదువుకున్న యువ యాదవులు స్వల్పంగా ఎన్‌డీఏ వైపు మొగ్గు చూపవచ్చు. ఎన్‌డీఏ వైపు అగ్రవర్ణాలు, ఓబీసీలు బలంగా ఉంటారు. దళితులు (20%)లో మూసహార్ కమ్యూనిటీ (5%)కు హిందుస్తాన్ అవామీ మోర్చా, ఆర్‌జేడీ, ఎల్‌జేపీ (ఇది రెండు భాగాలుగా విభజించబడి, ఒకటి కాంగ్రెస్‌తో, మరొకటి బీజేపీతో) మద్దతు ఉంది. చమార్ సమాజం మహాఘట్‌బంధన్‌కు సానుకూలం. ఈ స్పష్టమైన విభజనల మధ్య తటస్థ ఓటర్లు, చిన్న పార్టీల ప్రభావం కీలకం. జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిశోర్) మద్దతు 10% నుంచి 6%కి తగ్గడం, ఎన్‌డీఏకు అనుకూలం. ఆప్ అన్ని స్థానాల్లో పోటీ ప్రకటించడం వల్ల




ఓట్లు చీలే అవకాశం ఉంది. బీజేపీ వ్యతిరేక ఓట్లు విభజించబడితే, జేడీయూ%-%బీజేపీ కలిసి మెజారిటీ సాధించవచ్చు.ఇక ఇప్పటి వరకు మోదీ రంగంలోకి దిగలేదు. ఆయన కూడా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ తరఫున నాలుగైదు సభలు నిర్వహించే అవకాశం ఉంది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం చాలా రాష్ట్రాల్లో బీజేపీకి అనుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో బిహార్ ఎన్నికల్లో కూడా అదే నినాదంతో ముందుకు సాగే అవకాశం ఉంది. ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో మోదీ వచ్చిన తర్వాత పరిస్థితులు మరింత మారుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో 67 స్థానాలు 3 వేల ఓట్ల మెజారిటీతోనే నిర్ణయించబడ్డాయి, ఇది ఈసారి కూడా హోరాహోరీ పోటీ సూచిస్తోంది. తటస్థ ఓటర్లు తగ్గుతున్న నేపథ్యంలో, పథకాలు, నాయకుల ఇమేజ్ ఫలితాలను ప్రభావితం చేస్తాయి. మొత్తంగా, ఎన్‌డీఏకు స్వల్ప ఆధిక్యం కనిపిస్తున్నా, మహాఘట్‌బంధన్ సరిహద్దు ప్రాంతాల్లో బలపడితే సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ ఎన్నికలు బిహార్ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని రాస్తాయని అంచనా.

# ఎడారి గాలి నుంచి స్వచ్ఛమైన నీరు

లభించింది. 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతిని ముగ్గురు శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జపాన్‌కు చెందిన సుసుము కిటగావా, ఆస్ట్రేలియాకు చెందిన రిచర్డ్ రాబ్సన్, అమెరికాకు చెందిన ఒమర్ ఎం. యాఘీలను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్టు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బుధవారం ప్రకటించింది.'మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్' (%మీాఖీం%)గా పిలిచే ప్రత్యేకమైన అణు నిర్మాణాలను అభివృద్ధి చేసినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది. ఈ శాస్త్రవేత్తలు లోహ అయాన్లను (మూలస్తంభాలుగా), పొడవైన కర్బన అణువులతో (సంధానకర్తలుగా) కలిపి సూక్ష్మస్థాయిలో ఖాళీలతో కూడిన స్ఫటికాలను రూపొందించారు. ఈ ఖాళీలు వాయువులు, ఇతర రసాయనాలను నిల్వ చేయడానికి లేదా రసాయనిక చర్యలు జరపడానికి గదుల్లా పనిచేస్తాయి. వీటిని ఉపయోగించి పర్యావరణంలోని విషవాయువులను నిల్వ చేయడం, నీటిలోని హానికర రసాయనాలను వేరుచేయడం, ఫార్మా వ్యర్థాలను విచ్ఛిన్నం చేయడం వంటి ఎన్నో క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చు.ఈ రంగంలో 1989లో రిచర్డ్ రాబ్సన్ తొలి అడుగులు వేయగా, ఆ తర్వాత సుసుము కిటగావా, ఒమర్ యాఘీ తమ పరిశోధనలతో దీనిని మరింత ముందుకు తీసుకెళ్లారు. కిటగావా ఈ నిర్మాణాల్లోకి వాయువులు స్వేచ్ఛగా ప్రవహిస్తాయని నిరూపించగా, యాఘీ అత్యంత స్థిరమైన %మీాఖీ%లను సృష్టించి, వాటిని మనకు కావాల్సిన విధంగా మార్చుకునే పద్ధతిని ఆవిష్కరించారు. వీరి కృషి ఫలితంగా ఇప్పటివరకు పదివేల రకాలకు పైగా %మీాఖీ%లు రూపుదిద్దుకున్నాయి."మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. మనకు అవసరమైన సరికొత్త ప్రయోజనాలతో పదార్థాలను రూపొందించుకోవడానికి ఇవి ఊహించని అవకాశాలను అందిస్తున్నాయి" అని నోబెల్ కమిటీ ఛైర్మన్ హైనర్ లింకే ఈ సందర్భంగా ప్రశంసించారు.

మా కంపెనీలో ఐదుగురు నోబెల్ గ్రహీతలున్నారన్న పిచాయ్2025 సంవత్సరానికి గాను భౌతికశాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతిని గెలుచుకున్న శాస్త్రవేత్తలు జాన్ మార్టినిస్, మైఖేల్ డేవొరే, జాన్ క్లార్క్‌లను గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అభినందించారు. ఈ విజేతల్లో ఇద్దరు గూగుల్‌కు చెందిన క్వాంటం ఏఐ ల్యాబ్‌తో కలిసి పనిచేసిన వారని ఆయన గుర్తుచేసుకున్నారు. క్వాంటం మెకానిక్స్ రంగంలో వారు చేసిన అద్భుతమైన ఆవిష్కరణలకు ఈ పురస్కారం దక్కింది.ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "మైఖేల్ డేవొరే, జాన్ మార్టినిస్, జాన్ క్లార్క్‌లకు నోబెల్ బహుమతి గెలుచుకున్నందుకు అభినందనలు. మైఖేల్ మా క్వాంటం ఏఐ ల్యాబ్‌లో చీఫ్ సైంటిస్ట్ ఆఫ్ హార్డ్‌వేర్ కాగా, జాన్ మార్టినిస్ చాలా ఏళ్లు హార్డ్‌వేర్ టీమ్‌కు నాయకత్వం వహించారు" అని పిచాయ్ తన పోస్టులో పేర్కొన్నారు. 1980వ దశకంలోనే వీరు క్వాంటం మెకానిక్స్‌లో ప్రాథమిక పరిశోధనలకు పునాదులు వేశారని ఆయన ప్రశంసించారు.ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో స్థూల క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్‌ను కనుగొన్నందుకు గాను రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతిని ప్రకటించింది. 1984-85 మధ్యకాలంలో వీరు సూపర్ కండక్టర్లతో కూడిన ఒక ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌పై కీలక ప్రయోగాలు చేశారు.తాను ఇటీవలే శాంటా బార్బరాలోని గూగుల్ క్వాంటం ల్యాబ్‌ను సందర్శించానని, అక్కడ జరుగుతున్న పురోగతిని చూసి ఆశ్చర్యపోయానని పిచాయ్ తెలిపారు. గూగుల్ సంస్థలో ఇప్పటివరకు ఐదుగురు నోబెల్ బహుమతి గ్రహీతలు ఉండటం గర్వంగా ఉందని, కేవలం రెండేళ్లలోనే మూడు నోబెల్ బహుమతులు తమ సంస్థతో సంబంధం ఉన్నవారికి రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ప్రస్తుతం మైఖేల్ డేవొరే గూగుల్ క్వాంటం ఏఐ ల్యాబ్‌లో చీఫ్ సైంటిస్ట్‌గా పనిచేస్తుండగా, యేల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా కూడా ఉన్నారు. జాన్ మార్టినిస్ 2020లో గూగుల్ నుంచి వైదొలగి, 2022లో సొంతంగా క్వాంటం కంప్యూటింగ్ స్టార్టప్‌ను ప్రారంభించారు.

# కాంగ్రెస్ నిర్వాకాలతో భారీ మూల్యం


## ఉగ్రవాదంపై పోరాటాన్ని బలహీనపర్చింది.. ఉగ్రవాదులను బలోపేతం చేసింది

**ముష్కరులపై సైనిక చర్య చేపట్టకుండా అడ్డుకున్నదెవరు?**

**దేశ ప్రజలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలి: ప్రధాని నరేంద్ర మోదీ**

**నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభం**

నవీ ముంబై: విపక్ష కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదంపై పోరాటాన్ని బలహీనపర్చిందని మండిపడ్డారు. ముంబైలో 26/11 దాడులకు పాల్పడిన పాకిస్తాన్ ఉగ్రవాదులపై సైనిక చర్య చేపట్టకుండా అడ్డుకున్నదెవరో దేశ ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ పార్టీ నిర్వాకాల వల్ల దేశం భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చిందని, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 2008 నవంబర్ 26న జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం ముష్కరులపై సైనిక చర్యకు ఒక దేశం అడ్డుపడినట్లు కేంద్ర హోంమంత్రిగా పనిచేసిన కాంగ్రెస్ సీనియర్ నేత చెప్పారని గుర్తుచేశారు. ప్రధాని మోదీ బుధవారం మహారాష్ట్రలో నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించారు. ముంబై మెట్రో రైలు నెట్‌వర్క్‌లో ఆక్వా లైన్‌తోపాటు మరికొన్ని ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ ఆర్థిక రాజధానిగా, గొప్ప మెట్రోనగరంగా ప్రఖ్యాతి గాంచిన ముంబైని ఉగ్రవాదులు ఎప్పటినుంచో టార్గెట్ చేశారని చెప్పారు. 2008లో భీకర దాడులు జరిగాయని



అన్నారు. అప్పట్లో పాక్ ఉగ్రవాదుల భరతంపట్టాలని ప్రజలంతా కోరుకున్నారని, మన సైనిక దళాలు సైతం అందుకు సిద్ధమయ్యాయని తెలిపారు. కానీ, మరో దేశం అడ్డుకోవడంతో సైనిక చర్య ఆగినట్లు కేంద్ర హోంమంత్రే చెప్పారని వెల్లడించారు. కేంద్ర హోంశాఖ మాజీ మంత్రి పి.చిదంబరం వ్యాఖ్యలను మోదీ పరోక్షంగా ప్రస్తావించారు. పాకిస్తాన్‌పై భారత్ యుద్ధం చేయొద్దంటూ అప్పట్లో అమెరికా కోరుకుందని చిదంబరం పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటాన్ని బలహీనపర్చడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదులను బలోపేతం చేసిందని ప్రధాని మోదీ ఆరోపించారు. దేశ భద్రతపై రాజీపడిందని ఆక్షేపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. ఉగ్రవాద దాడులకు తగిన రీతిలో బదులిస్తున్నామని, ముష్కరుల భూభాగంలోకి చొరబడి మరీ బుద్ధి చెప్తున్నామని వివరించారు. దేశంతోపాటు పౌరుల భద్రత కంటే తమకు ఇంకేదీ ముఖ్యం కాదన్నారు. పద్మం ఆకారంలో నిర్మించిన నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వికసిత్ భారత్‌కు ఒక ప్రతీక అని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. రూ.19,650 కోట్లతో 1,160 హెక్టార్లలో ఈ ఎయిర్‌పోర్ట్ మొదటి దశను నిర్మించారు. దేశంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా ఇది రికార్డుకెక్కింది. డిసెంబర్‌లో ఇక్కడి నుంచి విమానాల రాకపోకలు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయ ప్రారంకోత్సవంలో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, అదానీ గ్రూప్ చైర్‌పర్సన్ గౌతమ్ అదానీ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు ముంబై మెట్రో లైన్%-%3 తుది దశను ప్రధానమంత్రి ప్రారంభించారు. వికసిత్ భారత్‌కు గతి(వేగం), ప్రగతి(అభివృద్ధి) అత్యంత కీలకమని ప్రధాఉద్ఘాటించారు. గత 11 ఏళ్లుగా మన దేశం వికసిత్‌ని భారత్ దిశగా ప్రయాణం సాగిస్తోందన్నారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. వందేభారత్ రైళ్లు ప్రవేశపెట్టామని, బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును వేగవంతం చేశామని అన్నారు. జాతీయ రహదారులు, వంతెనలు, సొరంగాలు నిర్మించామని, నగరాలను అనుసంధానించామని వివరించారు. దేశంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జాడలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో 2014లో 74 ఎయిర్‌పోర్టులు ఉండేవని, ఇప్పుడు వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. 'ఉడాన్' పథకంతో గత పదేళ్లలో లక్షలాది మంది తొలిసారిగా విమాన ప్రయాణం చేశారని, కలలు నెరవేర్చుకున్నారని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ మనదేనని స్పష్టం చేశారు. మరికొన్నేళ్లలో మనదేశం విమానాల మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్(ఎంఆర్‌ఓ) హబ్‌గా మారబోతోందని తేల్చిచెప్పారు. ముంబైలో చారిత్రక భవనాలు దెబ్బతినకుండా 33.5 కిలోమీటర్ల మేర అండర్‌గ్రౌండ్ మెట్రో మార్గం నిర్మించిన ఇంజనీర్లు, కార్మికులను ప్రధాని అభినందించారు.

# గ్రూప్ వన్ అభ్యర్థులకు మద్దతుగా కవిత



హైదరాబాద్, అక్టోబరు 8 గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై న్యాయస్థానాల్లో న్యాయమూర్తులకు అర్థమయ్యే వరకు పోరాటం చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద గ్రూప్-1 విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. యువకులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చిందని, రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.గ్రూప్-1 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న కాంగ్రెస్ ఇప్పటి వరకు ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలనే భర్తీ చేశారని ఎద్దేవా చేశారు. గ్రూప్-1 అంశంపై ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆయనను నమ్మారని, వారి పక్షాన నిలబడాలని సూచించారు.

### బీసి రిజర్వేషన్లు...

# హైకోర్టులో పిటిషనర్ల హైవోల్టేజ్ వాదనలు

ఆ డేటాను బహిర్గతం చేయలేదు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు 2011 జనాభా ఆధారమని చెప్పగా, వాటి జనాభా పెరిగిందా, తగ్గిందా అనే లెక్కలు ప్రభుత్వం వద్ద లేవు. ఎస్సీ/ఎస్టీ జనాభాను పరిగణనలోకి తీసుకోకుండా బీసీ రిజర్వేషన్ ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. గతంలో ఈ కోర్టు 34% బీసీ రిజర్వేషన్‌ను కొట్టివేసింది. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలు జరగాలని మేము వ్యతిరేకం కాదు, కానీ రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారు అని లాయర్లు ప్రశ్నించారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే సీలింగ్ వర్తించదని గుర్తుచేశారు. ప్రభుత్వ తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మాను సింఘ్వీ ప్రత్యేకంగా వాదించారు. జీవో 9కు ముందు సామాజిక-ఆర్థిక, విద్య, ఉద్యోగం, రాజకీయ, కుల సమీక్షలు (కాస్ట్ సర్వే) నిర్వహించాం. బీసీ కమిషన్ నియామకం, స్వతంత్ర నిపుణుల సమితి విశ్లేషణ, రెండు బిల్లులు అసెంబ్లీలో ఆమోదం %-% అన్నీ రాజ్యాంగ బద్ధంగా చేశామన్నారు. బీసీ సమాజానికి న్యాయం చేయడానికి ఈ రిజర్వేషన్ అవసరం. శాస్త్రీయ డేటా, చట్టపరమైన ప్రీసిడెంట్ల ఆధారంగా ఇది సమర్థవంతమైనది. తెలంగాణను దేశానికి మోడల్‌గా మార్చాలనే లక్ష్యమన్నారు. బీసీ రిజర్వేషన్‌కు మద్దతుగా ఆర్. కృష్ణయ్య, వి. హనుమంతరావు, సీపీఐ ఎమ్ఎల్‌ఏ కె. సంబాశివరావు, బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్ కౌశిక్, ఇందిర శోభన్, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయ్ కుమార్, టీపీసీసీ సభ్యుడు ఆర్. లక్ష్మణ్ యాదవ్‌లు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ నేతల సమావేశంలో మాజీ ఎంపీ వి. హనుమంథరావు, ఎమ్ఎల్ఏలు వీర్లపల్లి శంకర్, రాజ్ ఠాకూర్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వంటి వారు పాల్గొన్నారు.ప్రధాన న్యాయమూర్తి సింగ్ అన్ని పిటిషన్లను కలిపి విచారించాలని నిర్ణయించారు.

# సోలో బతుకే సో బెటర్

ఈ రెండు పార్టీలతో పొత్తుకు కమలనాధులు సిద్ధంగా లేరన్నది వాస్తవం. ఒక్కసారి పొత్తు పెట్టుకుంటే రాజకీయంగా ఆంధ్ర సెంటిమెంట్ ను ప్రత్యర్థులు పైకి ఎగదోసే అవకాశముందని భావించి పొత్తు లేదని ముందుగానే నేతలు కుండబద్దలు కొట్టేస్తున్నారు. కూటమి అంత వరకే ఉంటుందని, బార్డర్ దాటి ఇటు వైపు మాత్రం రాదని తెలంగాణ బీజేపీ నేతలు నమ్మకంగా చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఒంటరిపోరాటమేనని స్పష్టం చేస్తున్నారు.

## అడ్లూరి లక్ష్మణ్‌కు పొన్నం ప్రభాకర్ క్షమాపణ

అయితే తన మాటలకు నోచ్చుకున్నారని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఉదయం పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన చేశారు. 'మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాకు సోదరులవంటివారు. కాంగ్రెస్ లో మాకు 30 సంవత్సరాలుగా ఉన్న స్నేహబంధం రాజకీయాలకు మించినది. మా ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం, పరస్పర గౌరవం ఎప్పుడూ అలాగే ఉంటాయి. నేను అడ్లూరి లక్ష్మణ్ పై ఎటువంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదు. అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన వ్యక్తిగా, బీసీ వర్గానికి చెందిన నేతనైన నాకు ఎవరిపైనా అలాంటి అభిప్రాయం ఉండదు.రాజకీయ దురుద్దేశంతో కొంతమంది నా వ్యాఖ్యలను వక్రీకరించి, వాస్తవానికి భిన్నంగా ప్రచారం చేసి చూపారు. దాంతో ఏర్పడిన అపార్థాల వల్ల అన్నలాంటి వ్యక్తి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మనసు నొచ్చుకుందని తెలిసి తీవ్రంగా విచారిస్తున్నాను. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మనసు నొచ్చుకొని ఉంటే అందుకు చింతిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడంలో, రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం సాధనలో మేము ఇద్దరం కలిసికట్టుగా కృషి చేస్తామని' పొన్నం ప్రభాకర్ అన్నారు

## జూబ్లిహిల్స్ ఉపఎన్నికపైనే దృష్టి

ఇస్తూ ఉంటుంది. సాధారణంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో సన్నిహితంగా ఉండి పొలిటికల్ ఫిక్సింగ్ చేసుకుంటారు. తమ అడ్డా అయిన పాతబస్తీలోకి ఎవరూ రాకుండా.. బయట వైపు ఆయా పార్టీలకు మద్దతు ఇస్తూంటారు. ఇప్పటి వరకూ బీఆర్ఎస్ పార్టీకి అదే సహకరించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి తమకు సహకరిస్తారని అనుకుంటున్నారు. మజ్లిస్ 2014లో జూబ్లిహిల్స్ లో పోటీ చేసింది. రెండో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత బీఆర్ఎస్ కుక సహకారంలో భాగంగా 2018, 2023 ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఇప్పుడు కూడా పోటీపై ఎలాంటి ప్రకటన చేయలేదు కాబట్టి కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కానీ పాత పరిచయాలతో బీఆర్ఎస్ కూడా మజ్లిస్ మద్దతు కోసం ప్రయత్నిస్తోంది. మరో వైపు ఉపఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ సిరియస్ గా దృష్టి సారించలేదు. గతంలో ఎప్పుడు ఉపఎన్నికలు జరిగినా.. పోటీ బీజేపీ, బీఆర్ఎస్ మధ్యనే అన్నట్లుగా ఉండేది. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు వంటి చోట్ల ఇదే జరిగింది. కానీ జూబ్లిహిల్స్ కు వచ్చే సరికి ఆ పార్టీ నెమ్మదిగా ఉంది. అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఎన్డీఏ కూటమిలో ఉన్న తెలుగుదేశం పార్టీకి జూబ్లిహిల్స్ లో బలం ఉంది. అందుకే ఆ పార్టీ మద్దతు కోసం కూడా బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. గతంలో కేటీఆర్ లోకేష్ తో సమావేశమయ్యారన్న ప్రచారం జరిగింది. మాగంటి గోపీనాథ్ టీడీపీ నేత. దశాబ్దాల పాటు టీడీపీలో ఉన్నారు. ఆయన సతీమణి కే టిక్కెట్ ఇచ్చారు కాబట్టి టీడీపీ క్యాడర్ సహకరిస్తుందని అనుకుంటున్నారు. ఇదే అనుమానాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి కూడా వెలిబుచ్చారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గం పూర్తిగా అర్బన్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు గేమ్ ఛేంజర్ గా ఉన్నారు. అదే సమయంలో ఇతర వర్గాలు కూడా ఫలితాలను ప్రభావితం చేస్తారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ గట్టిగా తలపడే అవకాశాలు ఉన్నాయి. మిగతా పార్టీలు పోటీలో ఉంటాయా.. పోటీలో లేకపోతే ఎవరికి ప్రత్యక్షంగా లేదా .. పరోక్షంగా సపోర్టు చేస్తాయన్నది ఎన్నికల ఫలితాలను తేల్చనుంది. అందుకే అన్ని రాజకీయ పార్టీలు తెర వెనుక ప్రయత్నాల్లో బీజీగా ఉన్నాయి.





# రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం: ఎంపీ వద్దిరాజు

గ్రామ రాజకీయాలను శాసించే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యమైనవని,ఇవి నాయకులకు ఆక్సిజన్ వంటివని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా,ఏ రూపంలో వచ్చినా కూడా బీఆర్ఎస్ సిద్ధమేనని, విజయఢంకా మోగించడం తథ్యమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఖమ్మంలో బుధవారం సప్తపది ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,22 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి రాష్ట్రం 10 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక,మన నాయకులు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక గొప్పగా చక్కదిద్దుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు అలవికాని 432 హామీలిచ్చి,వాటిని అమలు చేయకుండా,ప్రతిపక్ష నాయకులు,పాత్రికేయులపై అక్రమంగా కేసులు పెడుతూ "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నారని ఎంపీ రవిచంద్ర తూర్పారబట్టారు.ప్రజలు ఛీత్కరించుకుంటుండడంతో దిక్కుతోచని పాలకులు తమలో తాము గొడవలు పెట్టుకుంటూ మరింత పల్చనవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అధికార పక్షం నాయకుల ప్రోద్బలంతో కేసులు బనాయిస్తున్నా భయపడవద్దని,ఖమ్మం జిల్లా పోరాటాల ఖిల్లా అని,మన నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై కూడా కేసులు పెట్టడం జరిగిందన్నారు.సీనియర్ జర్నలిస్టు సాంబశివరావుపై కేసు పెడితే పాత్రికేయులందరూ ఐకమత్యాన్ని చాటి చెప్పి ఆయనకు బాసటగా నిలిచారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.అదే సంఘటిత శక్తిని మనమందరం కూడా ప్రదర్శిస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల అధికార పార్టీ నుంచి రాష్ట్రమంతటా కూడా బీఆర్ఎస్ లోకి బాగా వలసలు పెరిగిపోయాయని,ఒక నెల రోజులు మనమందరం కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. పంచాయతీ ఎన్నికలలో పట్టణాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు,ఆ తర్వాత జరిగే మునిసిపల్ ఎన్నికలలో గ్రామాల నాయకులు పరస్పర సహకారం, సమన్వయంతో పని చేయడం ద్వారా ఘన విజయాలు నమోదు చేద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తద్వారా ఖమ్మం జిల్లా రాజకీయ చిత్రపటాన్ని మార్చేయడంతో పాటు రాష్ట్రంలో పెనుమార్పునకు బాటవేద్దామని,2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి,బానోతు చంద్రావతి, జేడీప్ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ, బమ్మెర రాంమూర్తి, పగడాల నాగరాజు, తిరుమలరావు,బెల్లం వేణుగోపాల్,బానోతు మంజుల, కట్టా అజయ్ కుమార్, గిరిబాబు,కట్టా కృష్ణార్జున రావు తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్" అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.



## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డికి ఆహ్వాన పత్రం అందించిన మహా ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు

కుత్బుల్లాపూర్: అక్టోబర్ 8(వాయిస్ టుడే): మాదిగల అలయ్ బలయ్ ఆహ్వాన పత్రికను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి కి ఇచ్చి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు, సందర్భంగా మాట్లాడుతూ మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం ప్రతి సంవత్సరం లాగానే అక్టోబర్ 12 న వి ఐ పి ఫంక్షన్ హాల్ సూరారం నందు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాము, కావున పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ పాల్గొనవలసిన సందర్భం అని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ.. మాదిగల ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే "మాదిగల అలయ్ బలయ్" వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సామాజిక సమరసతను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. "మాదిగ సమాజ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు రావాలని, ఇది కేవలం సాంస్కృతిక వేడుక మాత్రమే కాక, సమాజ ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహా ఎమ్ ఆర్ పి ఎస్ మీడియా ఇంచార్జి రాగాల ఆనంద్ కుమార్ మాదిగ ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బలమైన శక్తి : కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(వాయిస్ టుడే): మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో జరిగిన ఓటు చోరి సంతకాల ప్రచార అవగాహన సమావేశంలో లికుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి జిల్లా డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, పీసీసీ కార్యదర్శులు గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, కోలన్ హనుమంత్ రెడ్డి, పీసీసీ సభ్యులు మహిపాల్ రెడ్డి, భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ సి సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, మల్కాజ్గిరి సభ్యులు చంద్రశేఖర్ కలిసి పాల్గొనడం జరిగింది

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశ పౌరులు ఓటు హక్కుల తొలగింపును అంతం చెయ్యాలని డిమాండ్ చెయ్యాలని కోరారు. బిజెపి ప్రభుత్వం రాజకీయంగా దెబ్బతీసెందుకే ప్రజాసౌమ్యాన్ని కూని చేసేందుకే ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రియతమానేత రాహుల్ గాంధీ సుఆలోచనతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకాతావాకలు జరగకుండా ఉండేదుకు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు..

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మెషిన్ రీడబుల్ ఓటర్ జాబితాను హక్కు దారుని ఫోటోలతో పాటు ఎన్నికలకు ముందు ఛాయాచిత్రాలతో కూడిన డ్యూషన్ మరియు చేర్పుల జాబితాను బహిరంగంగా విడుదల చేసేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,చైర్మన్ లు, ఎస్ సి, బీసీ, ఎస్ టి, లేబర్ సెల్ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## నిజాయితీ చాటుకున్న సెక్యూరిటీ సిబ్బంది మమత



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట కొండపైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి హైదరాబాద్ ఉప్పల్ కి చెందిన స్రవంతి భక్తురాలు కొండపైన 150 టికెట్ దగ్గర మనీ పర్స్ ని పోగొట్టుకున్నారు. TG SPF ASI వి. వి నాగేశ్వరరావు సెక్యూరిటీ సిబ్బంది మమత అట్టి మనీ పర్సు దొరకడంతో వెంటనే మైక్ లో అనౌన్స్ చేయించి భక్తురాలి వివరాలు తీసుకొని భక్తురాలు స్రవంతి కి ఎఫ్ సి ఎఫ్ ఆధ్వర్యంలో భక్తురాలికి తిరిగి అప్ప చెప్పారు అట్టి మనీ పర్స్ తెరిచి చూడగా అందులో 1700 వందల రూపాయలు. వాచ్ వెండి చైన్. అధికారులు ఎఫ్ సి ఎఫ్ సిబ్బంది సెక్యూరిటీ మమతని పలువురు అభినందించారు.



## గోదావరి హెూమ్స్ జి.హెచ్.ఎం.సి పార్క్ లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం..

### రూ.28.2 లక్షల వ్యయంతో నూతనంగా అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ చెరుకుపల్లి తారచంద్ర రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హెూమ్స్ జి.హెచ్.ఎం.సీ పార్క్‌లో రూ.28.2 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ.వివేకానంద మరియు డీసీ నర్సింలు కలిసి ప్రారంభించిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారచంద్ర రెడ్డి. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,కాలనీ అధ్యక్షులు తిరుమల్ రావు,ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సిద్దిరాములు,సుమేర్ సింగ్,గోవర్ధన్ రెడ్డి,చంద్రా రెడ్డి,శ్రీదేవి,సంజీవ్ రెడ్డి,వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య,సాయి బాబా,నాగదీప్ గౌడ్,పాపయ్య దొర,మహేష్,శ్యామ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు సత్కారం



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం నగరానికి చెందిన జై దుర్గాభవానీ ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం,సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం రాత్రి ఖమ్మం జిల్లా కూసుమంచి వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు తోట రమేష్,సుంకరి చిరంజీవి, పాల్వంచ రాజేష్,నానబాల హరీష్ తదితరులు శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## పర్యావరణ,పరిరక్షణ ప్రతి పౌరుడి హక్కు

### ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంతోష్

రామకృష్ణాపూర్ అక్టోబర్ 8 (వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి హక్కు అని ,చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని జీవనశైలికి అడవులు, వన్యప్రాణులు ఎంతో ముఖ్యమని మంచిర్యాల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంతోష్ తెలిపారు. బుధవారం వన్యప్రాణుల వారోత్సవాలను పురస్కరించుకొని రామకృష్ణాపూర్ తవక్కల్ హై స్కూల్ విద్యార్థులకు అడవులు, వన్యప్రాణులు అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు అడవులు వన్యప్రాణుల సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు స్లోగన్, చిత్రలేఖనం, వ్యాసరచన, పోటీలను నిర్వహించారు. ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఎంపికైన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి ప్రకృతిలో భాగం కాబట్టి ప్రకృతిని సంరక్షించినప్పుడే మానవుడు కూడా సంరక్షించబడతాడని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తమక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ అభినందనలు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మున్సిపాలిటి మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన లితెలంగాణ రాష్ట్ర శాసన మండలి చిప్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి , సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గణేష్, ఎండి జాకీర్ , పెరికె శివ, సంతోష్ కుమార్ ముదిరాజ్, ఎండి లాయక్, మైసిగారి శ్రీనివాస్, రషీద్, కృష్ణ గౌడ్, కొలన్ బల్ రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.



## కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(వాయిస్ టుడే): కుత్బుల్లా పూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ ఇండస్ట్రీ ఏరియాలో " నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" లో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ కాంట్రాక్ట్ లో రాజ్ కుమార్, నవీన్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి నాసెన్స్ ల్యాబ్ కంపెనీ లో పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల పనిచేస్తున్న రాజ్ కుమార్, నవీన్, కంపెనీ ల్యాబ్ నుంచి మానేయడం జరిగింది... ఇద్దరు కార్మికులకి, ఒక్కనెల వేతనం, మొత్తం 18000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు మీనాక్షి సర్వీస్ కాంట్రాక్ట్ ర్ ఎన్నిసార్లు అడిగినా ఈ కార్మికుల పట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" కాంట్రాక్టర్ వద్దకు బయలుదేరి పలుమార్లు చర్చించి కార్మికులు, రాజ్ కుమార్, నవీన్, కి రావలసిన ఒక నెల వేత్తనం18000/- రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు...



## 127డివిజన్ రంగ రెడ్డి నగర్ పరిదిలోని నెహ్రూ నగర్ నూతన కమిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన కోలన్ హనుమంత రెడ్డి

### అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడుగావుంటానని తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127డివిజన్ రంగ రెడ్డి నగర్ పరిదిలోని నెహ్రూ నగర్ నూతన కమిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికైన సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమంతన్న కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి, "తాను ఎల్లప్పుడూ కాలనీ మరియు నియోజకవర్గ అభివృద్ధికి తోడుగావుంటాను" అని తెలిపారు. అలాగే కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పి. భాస్కర్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ సుల్తాన్, అజీమ్, సలీం, అబ్దుల్లా, మహబూబ్, గౌస్, పాషా, అల్లు, బాబు, అబ్బు, రేబాన, సమీర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.




## టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటిన ప్రొ. జయశంకర్ స్టేడియం క్రీడాకారులు

నాచారం (వాయిస్ టుడే): తార్నాక డివిజన్ లాలాపేటలోని ప్రొ జయశంకర్ స్టేడియం ద వెటరన్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ క్రీడాకారులు దక్షిణాది రాష్ట్రాల మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో సత్త చాటారు. బెంగుళూరులో ఈ నెల 4 నుంచి 6 వరకు జరిగిన టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో 40 ఏళ్ల విభాగం మహిళల సింగిల్స్ లో బి. కిరణ్మయ్ బంగారు పతకం, సోనల్ అస్రానీ కాంస్య పతకాన్ని సాధించారు. 50 ఏళ్ల పరుషుల సింగిల్స్ లో ఆర్ జె హరికృష్ణ కాంస్యం, 60 ఏళ్ల మహిళల సింగిల్స్లో సుకన్య రజతం, 65 ఏళ్ల పురుషుల సింగిల్స్ ఎన్. తాహెర్ స్వర్ణం. మహిళల డబుల్స్ లో సోనల్ అస్రానీ రజత పతకాలను సాధించారు. బుధవారం ఈ సందర్భంగా ద వెటరన్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి దయాకర్ కుసుమ, బేతి విఠల్ తదితరులు మాట్లాడుతూ పతకాలు సాధించిన విజేతలను అభినందించారు.



## ఘనంగా కుందారం గణేష్ చారి జన్మదిన వేడుకలు

హైదరాబాద్ (వాయిస్ టుడే): బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి జన్మదిన వేడుకలు బుధవారం సైనిక్పురి లోని బీసీ కుల సంఘాల కేంద్ర కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు పోలీస్ కమిషనర్ కిరణ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ వెంకటాచారి, వేములవాడ మదన్మోహన్, సుంకోజు, బాచుపల్లి రమేష్, తాటికొండ శ్రీరాములు, కృష్ణమాచారి,నాగరం భాస్కరాచారి, అశోక్ చారి బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు హాజరై గణేష్ చారి కి బర్తడే విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ వాదం నినాదం గల్లీ నుండి ఢిల్లీ దాకా తీసుకెళ్లడంలో గణేష్ చారి ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. జనాభా దామాషా ప్రకారం వాటా, రిజర్వేషన్ల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని చివరికి బీసీ వాదమే ఎజెండాగా దేశవ్యాప్తంగా మారిందని తెలిపారు. దేశంలో రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి మన్ననలు పొందారని, అలానే ఇద్దరు ప్రధానమంత్రులు, రాష్ట్రంలో పదిమంది ముఖ్యమంత్రులతో అనేక సమస్యలపై మాట్లాడిన అనుభవం ఉందన్నారు. గణేష్ చారి సేవలు బీసీ వర్గాలకు విశ్వకర్మలకు చాలా అవసరమని ఇక ముందు కూడా సామాజిక ఆర్థిక రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని అందుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. అంతకుముందు బర్త్డే సందర్భంగా కేంద్ర కార్యాలయం వద్ద జిహెచ్ఎంసి కార్మికులకు గణేష్ చారి బట్టలు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, రమేష్, సుంకోదు రమేష్ చారి, మేడం శంకరాచారి, నరసింహ చారి, అశోక్, బ్రహ్మం, నరసింహ చారి, పడకండి శంకరాచార్య, బిక్షపతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట గుండ్లపల్లి దుర్గామాత హుండీ లెక్కింపు



వాయిస్ టుడే / యాదగిరి గుట్ట ఈరోజు గుండ్లపల్లి గ్రామ దేవాలయంలో గలహుండి లెక్కింపు జరిగింది ఇట్టి లెక్కింపులో భాగంగా మొత్తము రూపాయలు 39వేల 86 రూపాయలు డబ్బుల రూపంలో రావడం జరిగింది అదేవిధంగా ఐదు జత లకళ్ళు ఒక ఇంటి నమూనా గల వెండి బిళ్ళ .. ఇవి కాక సుమారు రెండు తులాల వెండి జై దుర్గా అమ్మవారి కి కట్నకానుకలుగా హుండీ లో సమర్పించిన భక్తులు ఇవి ఆదాయ వివరాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు మరియు రాజకీయ ప్రముఖులు. పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్రంలోనూ ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### టిపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, అక్టోబర్ 8(వాయిస్ టుడే): కేంద్రంలోని బీజేపీ పాలిత ప్రాంతాలలో ఓటు చోర్ కార్యక్రమాన్ని తెలంగాణ రాషంలినూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐసిసి అగ్రనాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఓట్ చోర్ కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కల్పించే ఉద్దేశంతో బుధవారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జిలతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ నేతలు, కార్యకర్తలు బలంగా ఉంటేనే ప్రభుత్వం బాగుంటుందని, తద్వారా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో పార్టీ పెద్ద ఎత్తున తీసుకున్న ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గం నుంచి లక్ష మందితో సంతకాల సేకరణ చేయాలని కాంగ్రెస్ అధినాయకత్వం నిర్ణయించినట్టు తెలిపారు. ఇందుకు నాయకులు కార్యకర్తలు గట్టిగా కృషి చేసి రాష్ట్ర ప్రజలపై అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

## ప్రకటనలా.. అనుమతి తప్పనిసరి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక దృష్ట్యా రాజకీయ ప్రకటనలకు ముందే అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ), జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎంసీఎంసీ, మీడియా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన రోజు నుంచే టీవీలు, సామాజిక మాధ్యమాలు, పత్రికలు, రేడియో, ఎఫ్ఎం ఛానెళ్లలో చేపట్టే రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి తీసుకోవాల్సి ఉందని ఆయన గుర్తుచేశారు. పత్రికల్లోని ప్రకటనలకు ఎన్నికకు ఓరోజు ముందు, ఎన్నిక జరిగే రోజున అనుమతి తప్పనిసరి అన్నారు. బహిరంగంగా పంపిణీ చేసే కరపత్రాలు, గోడపత్రాలపై సంబంధిత వ్యక్తితోపాటు ముద్రణ యంత్రం వివరాలు ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, నోడల్ అధికారి నరసింహారెడ్డి, పీఆర్ఓ మామిండ్ల దశరథం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి "కాంగ్రెస్ బాకీ కార్డు"లు పంపిణీ చేయాలి

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్

### ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.

జూబ్లీహిల్స్, 8 అక్టోబర్ (వాయిస్ టుడే): బోరబండ డివిజన్ బాబా సైలని నగర్ ఉప ఎన్నికల ప్రచారంగా బోరబండ డివిజన్ బాబా సైలని నగర్ బస్తీ లో పర్యటించి ఇంటింటి ఇంటింటి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణి చేశారు.. మాగంటి గోపీనాథ్ ను గుర్తు చేసుకుంటూ వారు చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు గురించి ప్రజలు తెలపడం జరిగిందన్నారు.. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ను గెలిపించుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా గురు రాందాస్ జి జన్మదిన వేడుకలు

### వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత

జూబ్లీహిల్స్ 8 అక్టోబర్ (వాయిస్ టుడే ) వెంగల్ రావు నగర్ డివిజన్ రహమత్ నగర్ లోని గురుద్వారాలో సాహెబ్ శ్రీ గురు రాందాజీ మహారాజ్ 491 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. దేవుని కృపతో ఎలక్షన్లలో విజయం సాధిస్తారని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## నష్టపరిహారం చెల్లించాకే రోడ్డు విస్తరణ చేపట్టాలి



హైద్రాబాద్ (వాయిస్ టుడే):పట్టణం నుండి పాతగుట్ట వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ లో ఇల్లు కోల్పోతున్నటువంటి బాధితులను బిజెపి పట్టణ శాఖ నాయకులు పరామర్శించారు. రెండు విస్తరణలో ఎంత మేరకు ఇల్లు కోల్పోతున్నారు అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదు కానీ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తూ రోడ్డు మార్కింగ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో కూడా పట్టణంలో రోడ్డు విస్తరణ జరిగింది, అప్పుడు బాధితుల వివరాలు నమోదు చేసుకొని వారికి నష్టపరిహారం చెల్లించడం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడు ఏ విధంగా అయితే నష్టపరిహారం చెల్లించారో అదేవిధంగా ప్రస్తుతం వీరి కూడా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చాలామంది ఇల్లులు సగానికి పైగా కోల్పోతున్నారుని వారికి నష్టపరిహారం చెల్లించి రోడ్డు విస్తరణ చేపట్టాలని కోరారు. లేని పక్షంలో బాధితులతో భారీ నిరసన కార్యక్రమం చేసి ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమౌళి ,పట్టణ మాజీ అధ్యక్షులు బోనగిరి శ్యాంసుందర్ ,పట్టణ కార్యదర్శి లు ఆలేటి కర్ణ, పాలుగుల సురేష్,సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీను .రంగసత్యం ,బొమ్మగానీ రాజమణి ,తాళ్ల భాస్కర్ రెడ్డి ,సుడుగు రాజిరెడ్డి ,అశోక్ ,బంధారపు మల్లేష్ గౌడ్ ,రంగా రేఖ ,నల్ల వాసుదేవ రెడ్డి ,బోడ సురేష్ ,వాల్మీకి అజయ్ , బుచ్చిబాబు ,ఆకుల దేవేందర్ ,నాగేందర్ ,శివరాత్రి అనిల్ ,రాపోలు నవీన్ ,సంద ప్రవీణ్ ,వంశి ,భోగా అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయం తెలిపిన మాగంటి సునీత



జూబ్లీహిల్స్ 8 అక్టోబర్ (వాయిస్ టుడే) ఎర్రగడ్డ డివిజన్ లోని బి.శంకర్ లాల్ నగర్, సుల్తాన్ నగర్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఇంతియాజ్ ఇసాక్ గార్లతో కలిసి జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ , వారి కుమారుడు వాత్సల్య నాథ్ తో కలిసి ఇంటింటికి "కాంగ్రెస్ బాకీ కార్డు"లను అందజేశారు

## జగద్గిరిగుట్ట నూతనం సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశం



కూకట్‌పల్లి, అక్టోబర్ 8(వాయిస్ టుడే) సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ సబ్ డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశం ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, రమేష్ యాదవ్, అక్కిరెడ్డి, మాయ బాలనర్సయ్య, వెంకటేష్ మేస్త్రి, రమణ చారి తదితరులు పాల్గొన్నారు.



## మెట్ల మార్గంలో వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: టెంపుల్ ఈవో రవి

హైద్రాబాద్ (వాయిస్ టుడే):యాదగిరిగుట్ట ఈవో గుగులోతు రవి ఐఏఎస్ అధికారి బుధవారం కొండపైన పర్యటించారు. కొండపైన మెట్ల మార్గంలో లైటింగ్ ఏర్పాట్లు, పరిశుభ్రత నిర్వహణ, జలప్రసాదము, ప్రసాద విక్రయవిభాగము తదితర విభాగాలను దేవస్థాన ఇంజనీరింగ్ అధికారులు ఇంచార్జి డిప్యూటీ ఈవో, ఏఈఓ లతో కలిసిపరిశీలించారు. .ప్రసాదముల టికెటింగ్ కు ఏర్పాటు చేయబడిన కియోస్క్ మిషన్ గత కొన్ని కొన్ని రోజులుగా పనిచేయకపోవడంతో వెంటనే స్పందించిన ఈవో టెక్నీషియన్స్ పిలిపించి సాంకేతిక సమస్యలు తొలగించి భక్తులకు అందుబాటులో తీసుకువచ్చారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈవో ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

